## <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.02-04-2018 సోమవారం సాయంత్రం గం.4.00 లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 27-03-2018.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1- ది.08-03-2018 గురువారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/2 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 51వ డివిజన్ నందు గల **అయోధ్య నగర్ కర్మల భవనము** యొక్క లీజు కేటాయింపు కొరకు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించి హెచ్చు టెండరుదారుడైన శ్రీ వై. శ్రీనివాసరావు గారు సంవత్సరమునకు హెచ్చు మొత్తము అద్దె రూ.2,75,000/-లు సీల్డ్ టెండరు నందు కోట్ చేసియున్నందున ఒక సంవత్సర కాలమునకు శ్రీ వై. శ్రీనివాసరావు గారికి కేటాయించుటకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1689 ది.28-02-2014 ననుసరించి లీజు కాలము ది.01-03-2014 నుండి ది.28-02-2015 వరకు శ్రీ వై.శ్రీనివాసరావు గారికి లీజు కేటాయించి ది.27-05-2014న ఉత్తర్వులు జారీ చేయటమైనది.

లీజుదారుడు శ్రీ వై.శ్రీనివాసరావు లీజు పొడిగించుట కొరకు గౌరవ హైకోర్టు యందు W.P.No.5300/2015 దాఖలు చేయగా గౌరవ హైకోర్టు సదరు పిటీషన్ పైన ది.04-03-2015న గౌరవ హైకోర్టు Writ Petition No.212/2015 లో జారీ చేయబడిన మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి లీజు రెన్యువల్ చేయవలసినదిగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయటమైనది. గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారము సదరు కర్మల భవనము యొక్క లీజు కాలము పూర్తి అయిన తదుపరి మరియొక 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంచి రూ.3,66,660/-లను అద్దెగా నిర్ణయించి ది.01-03-2015 నుండి ది.28-02-2018 వరకు లీజుదారుని పేర లీజు రెన్యువల్ చేయుటకు స్థాయీ సంఘము తీర్మానము నెం.11/344, ది.20-01-2016 ద్వారా ఆమోదించినారు.

లీజుదారుడు శ్రీ వై.శ్రీనివాసరావు ది.28-12-2017 నాటి దరఖాస్తు ద్వారా అయోధ్యనగర్ కర్మల భవనము లీజును మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించవలసినదిగా దరఖాస్తు నందు కోరినారు.

ప్రస్తుతము గౌరవ హైకోర్టు వారు W.P. No.5300/2015లో తుది తీర్పు పెండింగ్‌లో ఉన్నందున, సదరు కర్మల భవనమునకు లీజు ది.28-02-2018న లీజు కాలము ముగియుచున్నందున, ది.01-03-2018 నుండి ది.28-02-2021 వరకు లీజు రెన్యువల్ చేయుటకు ప్రస్తుతము ఉన్న అద్దె రూ.3,66,660/-లపై 33 1/3% చొప్పున రూ.1,22,208/-లు పెంపుదలచేసి వార్షిక అద్దెను రూ.4,88,870/-లుగా నిర్ణయించి సదరు అద్దెపై అమలులో వున్న GST 18% తో కలిపి చెల్లించు పద్ధతిపై లీజుదారుడైన యాంపాటి

శ్రీనివాసరావు గారి పేరున రెన్యువల్ చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్‌సి.యన్.4-108587/2014)
(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.401, తేది: 08-03-2018 నందు వాయిదా వేయడమైనది).

3/3 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన, 46వ డివిజన్‌లోని **సత్యనారాయణపురం బ్లాక్-II కర్మల భవనము** యొక్క లీజు కేటాయింపు కొరకు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించి హెచ్చు టెండరుదారుడైన శ్రీ వై. శ్రీనివాసరావు గారు సంవత్సరమునకు హెచ్చు మొత్తము అద్దె రూ.1,10,000/-లు బహిరంగ వేలములో ఆఫర్ చేసియున్నందున ఒక సంవత్సర కాలమునకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1692, ది.28-02-2014 ద్వారా శ్రీ వై.శ్రీనివాసరావు గారికి ది.01-03-2014 నుండి ది.28-02-2015 వరకు శ్రీ వై.శ్రీనివాసరావు గారికి లీజు కేటాయించి ది.27-05-2014న ఉత్తర్వులు జారీ చేయటమైనది.

లీజుదారుడు శ్రీ వై.శ్రీనివాసరావు లీజు పొడిగించుట కొరకు గౌరవ హైకోర్టు యందు W.P.No.5280/2015 దాఖలు చేయగా గౌరవ హైకోర్టు సదరు పిటీషన్ పైన ది.14-03-2015న, Writ Petition No.212/2015 లో జారీ చేయబడిన మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి లీజు రెన్యువల్ చేయవలసినదిగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయటమైనది. గౌరవ హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వుల ప్రకారము సదరు కర్మల భవనము యొక్క లీజు కాలము పూర్తి అయిన తదుపరి మరియొక 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంచి రూ.1,46,670/-లను అద్దెగా నిర్ణయించి ది.01-03-2015 నుండి ది.28-02-2018 వరకు లీజు రెన్యూవల్ చేయుటకు స్థాయీ సంఘము తీర్మానము నెం.6/444, ది.19-03-2016 ద్వారా ఆమోదించినారు.

లీజుదారుడు శ్రీ వై.శ్రీనివాసరావు ది.28-12-2017 నాటి దరఖాస్తు ద్వారా **సత్యనారాయణపురం బ్లాక్-II కర్మల భవనము లీజు**ను మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించవలసినదిగా దరఖాస్తు నందు కోరినారు.

ప్రస్తుతము పైన తెలియజేయబడిన లీజుపై గౌరవ హైకోర్టులో వారు W.P. No.5280/2015లో తుది తీర్పు కొరకు పెండింగ్‌లో ఉన్నందున, ది.01-03-2018 నుండి ది.28-02-2021 వరకు లీజు రెన్యూవల్ చేయుటకు ప్రస్తుతము ఉన్న అద్దె రూ.1,46,670/-లపై 33 1/3% చొప్పున రూ.48,886/-లు పెంపుదలచేసి వార్షిక అద్దెను రూ.1,95,556/-లుగా నిర్ణయించి సదరు అద్దెపై అమలులో వున్న GST 18% తో కలిపి చెల్లించు పద్ధతిపై లీజుదారుడైన యాంపాటి శ్రీనివాసరావు గారి పేరున రెన్యూవల్ చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్‌సి.యన్.4-108590/2014)
(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.402, తేది: 08-03-2018 నందు వాయిదా వేయడమైనది).

4/4 - విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో నెలకు గౌరవ వేతనము ఒక్కొక్కరికి రూ.15,000/-లు చెల్లించు పద్ధతిపై 21 మంది కమ్యూనిటీ

ఆర్గనైజర్లను, ఒక్కొక్కరికి రూ.24,000/-లు చెల్లించు పద్ధతిపై 1 లైవ్లీ హుడ్ స్పెషలిస్టులను కృష్ణా జిల్లా సమాఖ్య వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు. నగరపాలక సంస్థ నందు ప్రస్తుతము 20 కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు ఒక స్పెషలిస్టు పనిచేయుచున్నారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.207, తేది: 22.06.2017 ప్రకారము పై తెలిపిన వారి కాంట్రాక్టు కాలము ది.21.03.2017 నుండి ది.20.02.2018 వరకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగింపుకు ఆమోదించియున్నారు. సదరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాంట్రాక్టు కాలపరిమితి ది.20.02.2018తో ముగిసియున్నది.

సదరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల సేవలు క్షేత్ర విభాగములో ఇంకనూ అవసరమై ఉన్నందున వారి సేవలను ఒక రోజు అనగా ది.21.02.2018 నిలుపుదలచేసి ది.22.02.2018 నుండి ది.22.01.2019 వరకు అనగా 11 నెలల కాలముపాటు కాంట్రాక్టు కాలమును ఈ క్రింద చూపిన విధముగా పొడిగించుటకు ప్రతిపాదించడమైనది.

| *వరుస నెం.* | *కమ్యూనిటీ ఆర్గనైజరు పేరు* | *కాంట్రాక్టు ముగియు తేది* | *ప్రతిపాదన పొడిగించు కాలము* | *గౌరవ వేతనము రూ.* |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | K. Vijaya Raja Kumar, L.H. | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 24,000/- |
| 2 | A.V. Naga Suguna | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 3 | B. Swathi | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 4 | B. Subrahmanyam | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 5 | Ch. Nagamani | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 6 | D. Jyothi | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 7 | G.S. Sujatha | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 8 | G. Prasad | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 9 | J. Sunitha | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 10 | K. Babu | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 11 | K. Radha Kumari | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 12 | K. Srinivasa Rao | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 13 | K. Swaroopa Rani | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 14 | K. Vijaya Bhavani | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 15 | K. Vidya Sagar | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 16 | M. Konda Babu | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 17 | N.N.V. Kanaka Durga | 20-02-2018 | 22-02.2018 to 22.01.2019 | 15,000/- |
| 18 | P. Naga Lakshmi | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 19 | R.D.V. Kishore | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 20 | R. Lokeswara Rao | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |
| 21 | V. Kiranmai | 20-02-2018 | 22.02.2018 to 22.01.2019 | 15,000/- |

పై పట్టికలో చూపబడిన వారికి సంబంధించి 11 నెలల జీతముల వివరములు ఈ దిగువ చూపడమైనది.

| | | |
|---|---|---|
| 20 x Rs.15,000/- x 11 | = | Rs.33,00,000/- |
| 1 x Rs.24,000/- x 11 | = | Rs. 2,64,000/- |
| Total : | | Rs.35,64,000/- |

పై తెలిపిన 20 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను మరియు ఒక లైవ్లీ హుడ్ స్పెషలిస్టు సేవలను పై సూచించిన కాలములలో ఉపయోగించుకొనుటకుగాను మరియు వారికి 11 నెలల కాలమునకు గౌరవ వేతనము మొత్తము రూ.35,64,000/-లు పైన తెలియచేసిన విధముగా నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి రాజీవ్ సేవా సమాఖ్య ద్వారా చెల్లించుటకు మరియు వారి కాంట్రాక్టు కాలమును పొడిగించుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.U3-137143/2009)

5/5 - విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్న జిమ్‌లు, స్టేడియంలు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు 10 మంది జిమ్ కోచ్‌లు, ముగ్గురు (3) స్విమ్మింగ్ కోచ్‌లు, ఒక యోగా కోచ్ మరియు ఒక హాకీ కోచ్ మొత్తం కలిపి 15 మంది కోచ్‌లు కాంట్రాక్టు పద్ధతిపై 2006 సంవత్సరము నుండి పనిచేయుచున్నారు. వారి యొక్క సేవల కాలపరిమితిని విడతల వారీగా పొడిగించడం జరుగుచున్నది. ప్రస్తుతం వారి కాలపరిమితి డిసెంబరు, 2017తో ముగిసియున్నది.

నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ శిక్షణా శిబిరములను నడుపుటకు వీరి యొక్క అవసరము ఉన్నది. కావున వీరి యొక్క కాలపరిమితి మరియొక సంవత్సరము అనగా జనవరి, 2018 నుండి డిశెంబరు, 2018 వరకు పొడిగించవలసినదిగాను, అందులకు అగు వ్యయము కోచ్ ఒక్కొక్కరికి నెలకు రూ.6,000/-ల చొప్పున 15 మంది కోచ్‌లకు సంవత్సరమునకు అగు వ్యయము రూ.10,80,000/-లను మంజూరు చేయుటకు తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.Sports-131379/2015)

6/6 - విజయవాడ నగరములోని ప్రధానమైన రోడ్లు మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రముగా ఉంచుటకు (24x7) అనగా "లిట్టర్ ఫ్రీ జోన్" గా చేయుటకు 56 కిలోమీటర్ల యందు పారిశుధ్య పనులను నిర్వహించుటకు 150 మంది వర్కర్లను 4 నెలలపాటు ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్లను పిలుచుటకు మరియు కాంట్రాక్టు పని అంచనా విలువ రూ.81,26,000/-లకు కౌన్సిలు తీర్మానము నెం.194, తేది.15-09-2017 ద్వారా ఆమోదించటమైనది.

ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్లను ఆహ్వానించగా, శ్రీమతి పి.చంద్రమ్మ, కాంట్రాక్టరు సదరు టెండరును పొంది Letter of acceptance No.Rc.V1-116715/2017, dt.03-11-2017, ది.17-11-2017 నుండి 150 మంది వర్కర్లను 4 నెలల కాలమునకు అనగా ది.15-03-2018 వరకు లిట్టర్ ఫ్రీ పనుల నిర్వహణకు సప్లయి చేసినారు.

శ్రీమతి పి.చంద్రమ్మ, కాంట్రాక్టరునకు, ఒక వర్కరునకు ఒక నెలకు గాను రూ.11,000/-లు చెల్లింపు చొప్పున కాంట్రాక్టు పనిని నెలకు 150 మంది పనివారలతో పనిని నిర్వహించినారు.

కావున, అదే రేటు మరియు అగ్రిమెంటు ప్రకారముగా శ్రీమతి పి.చంద్రమ్మ, కాంట్రాక్టరుకు మరియొక 15 రోజుల కాలమునకు కాంట్రాక్టు పనిని పొడిగించుటకుగాను మరియు అందులకు అగు వ్యయము రూ.9,72,750/-లు కాంట్రాక్టరుకు చెల్లించుటకుగాను అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.F2-116715/2017)

7/7 - పట్టణ ప్రణాళికా విభాగము నందు 1 టౌన్ మరియు 2 టౌన్ ఏరియాలకు రెండు ఎన్‌క్రోచ్‌మెంటు వ్యానులపై పనిచేయు సిబ్బందిని (1) బంగారు తల్లి మదర్ థెరిస్సా సొసైటీ (రిజిష్టర్డు నెంబరు: 134/12) వారు మరియు (2) ఉమా మహిళా డ్వాక్రా గ్రూపు 77-94-12, రాధానగర్, పాయకాపురం, విజయవాడ-15 అను పేర్లు గల రెండు గ్రూపుల వారికి డిశెంబరు-2017తో కాలపరిమితి ముగిసినది.

సదరు పై రెండు గ్రూపులకు సంబంధించి ఈ క్రింద తెలిపిన సిబ్బందితో తదుపరి కాలమునకు అనగా జనవరి-2018 నుండి మార్చి-2018 వరకు విజయవాడ అభివృద్ధిలో భాగంగా చేయు రోడ్డు విస్తరణ, అనధికార నిర్మాణముల తొలగింపు మరియు అనధికార పోస్టర్లు, బ్యానర్లు తొలగింపు మొదలగు పట్టణ ప్రణాళికా విభాగము సంబంధిత పనులు నిర్వర్తించుటకుగాను సిబ్బందిని వినియోగించుకొనుట జరిగినది.

| *కాంట్రాక్టర్ శ్రీమతి తుపాకుల రమణమ్మ (వ్యాన్-1)* | *కాంట్రాక్టర్ శ్రీమతి పోలాకి సత్యవతి (వ్యాన్-2)* |
|---|---|
| శ్రీ టి.శ్రీనివాసరావు | శ్రీ నారశెట్టి ఉమా మహేశ్వరరావు |
| శ్రీ అనిల్ కుమార్ | శ్రీ యార్లగడ్డ రవి కుమార్ |
| శ్రీ జె.మహేష్ | శ్రీ చంద్రగిరి శివయ్య |
| శ్రీ ఖుద్దూస్ | శ్రీ సిహెచ్.మల్లేశ్వరరావు |
| శ్రీ ఎమ్.కుమార్ | శ్రీ డి.సందీప్ |
| శ్రీ వి.సాయి కుమార్ | శ్రీ పోలాకి నారాయణరావు |
| శ్రీ షేక్ హుస్సేన్ | శ్రీ షేక్ మస్తాన్ వలి |
| శ్రీ జి.హరీష్ | శ్రీ జి.పరమేష్ |
| శ్రీ బి.బుజ్జిబాబు | శ్రీ ఎన్.రాజేష్ |
| శ్రీ పి.ప్రసాద్ | శ్రీ పి.మధుబాబు |
| శ్రీ బి.శ్రీకాంత్ | శ్రీ వి.వెంకటేష్ |
| శ్రీ సిహెచ్.స్వామి | శ్రీ డి.సాయి |
| కుమారి టి.రోజా | శ్రీ ఎస్.రాజేష్ |
| శ్రీ ఎమ్.సుబ్రహ్మణ్యం | శ్రీ కె.సుమన్ |
| శ్రీ టి.సుధీర్ | శ్రీ ఐ. శ్రీరాములు |

పై రెండు గ్రూపుల (1) కాంట్రాక్టర్ శ్రీమతి తుపాకుల రమణమ్మ (వ్యాన్-1), (2) కాంట్రాక్టర్ శ్రీమతి పోలాకి సత్యవతి (వ్యాన్-2) కు ది.01-01-2018 నుండి ది.31-03-2018 వరకు ఇంకనూ రెండు గ్రూపులకు నెలకు మొత్తము వ్యయము రూ.2,70,000/-లు చొప్పున 3 నెలలకు మొత్తము రూ.2,70,000/-లు x 3 = రూ.8,10,000/-లు చెల్లించవలసి యున్నది.

కావున, (1) కాంట్రాక్టర్ శ్రీమతి తుపాకుల రమణమ్మ (వ్యాన్-1), (2) కాంట్రాక్టర్ శ్రీమతి పోలాకి సత్యవతి (వ్యాన్-2) వర్కర్లను పై తెలిపిన పనుల నిమిత్తం వినియోగించుకున్న కాలమునకు మొత్తం వ్యయం రూ.8,10,000/-లు చెల్లించుటకు మరియు వారికి నిర్దేశించిన షరతులకు లోబడి అనుమతి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘం వారి అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-144689/2015)

8/8 - శ్రీ జె.పి.ఏనోబు, రిటైర్డ్ వైర్‌మన్ (PPO No.3044) తన అర్జీ నందు, తన భార్య శ్రీమతి జె.హేమలతకు ది.02-12-2017 నుండి ది.09-12-2017 వరకు "Acute LVF/LRTI/Old IWMI" నకు డా. రమేష్ కార్డియాక్ & మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ నందు, ఇన్ పేషంట్‌గా ఉంచి వైద్యము చేయించినందుకు అయిన ఖర్చు (మెడికల్ బిల్లు) మొత్తము రూ.63,409/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను, స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.APMR 15093/Dr.NTRVST/MR/2018, dt.02-02-2018 నందు శ్రీ జె.పి.ఏనోబు, రిటైర్డ్ వైర్‌మన్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించదగు మొత్తము రూ.59,139/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW(K1) Dept., dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్య సేవ ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.59,139/-లను (యాభై తొమ్మిది వేల నూట ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు, రీయింబర్సుమెంటుగా శ్రీ జె.పి.ఏనోబు, రిటైర్డ్ వైర్‌మన్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-147779/2017, E.No.308372/2017)

9/9 - శ్రీ కె.సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ డ్రైవర్ (PPO No.3028) గారు తన అర్జీ నందు, తాను ది.23-08-2017 నుండి ది.10-10-2017 వరకు "Carcinoma Left Voca Cord" నకు మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాడేపల్లి, గుంటూరు నందు వైద్యము చేయించుకున్నట్లు తెలియపరచుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.2,12,894/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను, స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ Rc.No.APMR 15008 / Dr.NTRVST / MR / 2018, dt.01-02-2018 నందు శ్రీ కె.సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ డ్రైవర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించదగు మొత్తము రూ.2,00,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW(K1) Dept., dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్య సేవ ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.2,00,000/-లను (రెండు లక్షల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు, రీయింబర్సుమెంటుగా శ్రీ కె.సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ డ్రైవర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-147160/2017, E.No.300654/2017)

10/10 - విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్స్పెక్టరుగా పనిచేయుచున్న శ్రీ టి.జయరాజు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Coronary Artery Bypass" నిమిత్తం Aayush NRI LEPL Health Care Pvt. Ltd., Vijayawada నందు ది.15-10-2017 నుండి ది.23-10-2017 వరకు మొత్తము రూ.2,59,845/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డా. ఎన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి స్కృటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.74, HM&FW(K1) Dept., dt.15-03-2005 / G.O.Ms.No.180, HM&FW(K1) Dept., dt.11-05-2006 / G.O.Ms.No.105, HM&FW(K1) Dept., dt.09-04-2007 / G.O.Ms.No.68, HM&FW(K1) Dept., dt.28-03-2011 ప్రకారం రూ.2,00,000/-లు మాత్రమే చెల్లించవచ్చునని వారి లేఖ నెంబరు Lr.No.APMR14355/Dr.NTRVST/MR/2018, dt.09-01-2018 ద్వారా తెలియజేసినారు.

కావున, శ్రీ టి.జయరాజు, శానిటరీ ఇన్స్పెక్టరు, కోడ్ నెం.4899 గారికి తన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,00,000/-లు (అక్షరాలా రెండు లక్షల రూపాయలు మాత్రమే) చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-143058/2017)

11/11 - శ్రీమతి ఎ.లూర్దు మేరీ, రికార్డు అసిస్టెంట్ గారు తన అర్జీ నందు వారి భర్త శ్రీ కె.జయప్రకాష్ ది.07-11-2017 నుండి ది.09-11-2017 వరకు "Right Eye Cataract" వైద్యము నిమిత్తము రోటరీ ఐ హాస్పటల్, ఉయ్యూరు నందు ఇన్‌పేషెంటుగా చికిత్స చేయించుకున్నట్లు తెలియపరచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.20,000/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్కృటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ Rc.No.10/MR/A8/17, తేది.-02-2018 నందు శ్రీమతి ఎ. లూర్దు మేరి, రికార్డు అసిస్టెంట్‌కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.10,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్కృటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్స్‌మెంటు ఖర్చు క్రింద శ్రీమతి ఎ. లూర్దు మేరి, రికార్డు అసిస్టెంట్‌కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-147338/2017)

12/12- శ్రీ జి.వి.మారుతీశర్మ, జూనియర్ అసిస్టెంటు గారు తన అర్జీ నందు వారు ది.15-09-2017 నుండి ది.16-09-2017 వరకు "CAG-Unstable Angina, Goof LV Function, three vessel didease, Cath Advice-M.M. (If symptoms PTCA+Stents to Ramus+PLVB" వైద్యం నిమిత్తం హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చికిత్స చేయించుకున్నట్లు తెలియపరచుచూ, సదరు వైద్యం నిమిత్తం ఖర్చు

చేసిన మొత్తం రూ.23,525/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.Rc.No.107/MR/A8/18/17, తేది. -02-2018 నందు శ్రీ జి.వి.మారుతీశర్మ, జూనియర్ అసిస్టెంటుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.16,905/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తం రూ.16,905/-లను (పదహారు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ జి.వి.మారుతీశర్మ, జూనియర్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C7-144347/2017)

13/13- విజయవాడ నగరపాలక సంస్థలో ఇన్‌ఛార్జి డ్రైవర్‌గా పనిచేయుచున్న శ్రీ యం. లూర్దురాజు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Tripple Vessel Cad LVD DM Cag CABG X 3 Grafts" నిమిత్తం హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు ది.11-04-2017 నుండి ది.17-04-2017 వరకు మొత్తము ఖర్చు రూ.2,85,321/-లు అయినదనియూ, సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డా. ఎన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి స్క్రూటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.74, HM & FW (K1) Dept., dt.15-03-2005; G.O.Ms.No.180, HM & FW (K1) Dept., dt.11-05-2006; G.O.Ms.No.105, HM & FW (K1) Dept., dt.09-04-2007; G.O.Ms.No.68, HM & FW (K1) Dept., dt.28-03-2011 ప్రకారం రూ.2,00,000/-లు మాత్రమే చెల్లించవచ్చునని వారి లేఖ నెంబరు Lr.No.APMR13042/ Dr.NTRVST / EHS / 2017, dt.22-11-2017 ద్వారా తెలియజేసినారు.

కావున, శ్రీ యం. లూర్దురాజు, ఇన్‌ఛార్జి డ్రైవర్, కోడ్ నెం.3632 గారికి తన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,00,000/-లు (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే) చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F13-125485 / 2017)

14/14- ది.31-07-2017న స్వచ్ఛంధ పదవీ విరమణ చేసిన శ్రీ యమ్.జగన్ మోహన్ రావు, రికార్డు అసిస్టెంట్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004706/SP/P2/2017-18, తేది.20-02-2018 నందు 2015 PRC ప్రాతిపదికగా ఈ క్రింద తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.7,03,364/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.17,216/-ల నుండి

నెలకు రూ.6,886/-లు చొప్పున మినహాయింపుచేసి మిగిలిన రూ.10,330/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ యమ్.జగన్ మోహన్ రావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-148013/2017) ; (E.No.333914/2018)

15/15- ది.31-07-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యమ్.ఇస్సాక్, (M.Issac), జూనియర్ అసిస్టెంట్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004460/SP/P2/2017-18, తేది.20-02-2018 నందు 2015 PRC ప్రాతిపదికగా ఈ క్రింద తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.7,58,404/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.19,284/-ల నుండి నెలకు రూ.7,713/-లు చొప్పున మినహాయింపుచేసి మిగిలిన రూ.11,571/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ యమ్.ఇస్సాక్, (M.Issac), రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-148013/2017) ; (E.No.333913/2018)

16/16 - ది.30-06-2016న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీమతి యమ్.వరలక్ష్మి, ఫౌంటెన్ క్లీనర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004667/SP/P2/2017-18, తేది.20-02-2018 నందు 2015 PRC ప్రాతిపదికగా ఈ క్రింద తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.5,43,656/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.13,824/-ల నుండి నెలకు రూ.5,529/-లు చొప్పున మినహాయింపుచేసి మిగిలిన రూ.8,295/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీమతి యమ్.వరలక్ష్మి, రిటైర్డ్ ఫౌంటెన్ క్లీనర్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-147998/2017) ; (E.No.333919/2018)

17/17 - G.O.Ms.No.191, MA & UD (D1) Department, Dt.31-08-2015 గా గల ప్రభుత్వము వారి ఆదేశములను అనుసరించి ది.30-06-2016న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ డి.రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రీషియన్ గారికి జిల్లా ఆడిట్

అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/ 004369/ SP/P2 / 2017-18, తేది.20-02-2018 నందు 2015 PRC ప్రాతిపదికగా ఈ క్రింద తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.11,77,773/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.29,945/-ల నుండి నెలకు రూ.11,978/-లు చొప్పున మినహాయింపుచేసి మిగిలిన రూ.17,967/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ డి.రాజేంద్రప్రసాద్, రిటైర్డు ఎలక్ట్రీషియన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-129182/2017) ; (E.No.333911/2018)

18/18- G.O.Ms.No.191, MA & UD (D1) Department, Dt.31-08-2015 గా గల ప్రభుత్వము వారి ఆదేశములను అనుసరించి ది.28-02-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ డి.కృష్ణ, ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/ 004455/ SP/ P2/ 2017-18, తేది.20-02-2018 నందు 2015 PRC ప్రాతిపదికగా ఈ క్రింద తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషన్ వాల్యూ రూ.9,55,749/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.24,300/-ల నుండి నెలకు రూ.9,720/-లు చొప్పున మినహాయింపుచేసి మిగిలిన రూ.14,580/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ డి.కృష్ణ, రిటైర్డ్ ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-100761/2018) ; (E.No.332768/2018)

19/19- G.O.Ms.No.191 MA&UD (D1) Department, dt.31-08-2015గా గల ప్రభుత్వం వారి ఆదేశములను అనుసరించి ది.31-01-2017న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యమ్.వెంకటేశ్వరరావు, లైన్‌మేన్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004459/SP/P2/2017-18, తేది.20-02-2018 నందు 2015 PRC ప్రాతిపదికగా ఈ క్రింద తెలిపిన విధముగా కమ్యుటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యుటేషన్ వాల్యూ రూ.10,60,950/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యుటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారునకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యుటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.26,975/-ల నుండి నెలకు

రూ.10,790/-లు చొప్పున మినహాయింపుచేసి మిగిలిన రూ.16,185/-లు చెల్లించబడును.

కావున, సదరు కమ్యుటేషన్ పింఛను లాభములను శ్రీ యమ్.వెంకటేశ్వరరావు, రిటైర్డు లైన్‌మేన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-100762/2018) ; (E.No.332775/2018)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.02-04-2018 సోమవారం సాయంత్రం గం.04.00 లకు జరుగు**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి**
**అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

20/20 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగు విభాగములో AE-1 & 2 పరిధిలో గల 16 ఎలక్షను డివిజన్లు మరియు జక్కంపూడి కాలనీ పరిధిలో గల యు.జి.డి మరమ్మత్తులు మరియు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో యు.జి.డి నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| AE-1 వాటర్ సప్లై | -- | అన్ స్కిల్డ్ లేబరు | -- | 08 |
| AE-2 వాటర్ సప్లై | -- | అన్ స్కిల్డ్ లేబరు | -- | 06 |
| | | మొత్తము | = | 14 |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.31-03-2018వ తేదీతో ముగియుచున్నది. కావున, కాంట్రాక్టు లేబరు మొత్తము 14 మందిని ది.01-04-2018వ తేదీ నుండి ది.30-09-2018వ తేదీ వరకు అనగా 6 నెలలకు మాన్ పవర్ సప్లయర్ నుండి టెండర్ పద్ధతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.10,92,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2017-18 బడ్జెట్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-107591/18)

21/21 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించుటకుగాను శ్రీమతి జి.ఝాన్సీ మరియు శ్రీ టి.యస్.వెంకటరమణ అడ్వకేట్లను హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్ యందు నియమించుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.91, ది.19-05-2017ను చదవటమైనది.

అందుపై, శ్రీమతి జి.ఝాన్సీ మరియు శ్రీ టి.యస్.వెంకట రమణ, అడ్వకేట్లు తమ లేఖల యందు ఈ దిగువ పేర్కొనిన విధముగా అడ్వకేటు ఫీజులు చెల్లించవలసినదిగా కోరియున్నారు.

| *వరుస నెం.* | *వివరము* | *శ్రీ టి.యస్.వెంకట రమణ గారు కోరిన ఫీజు రూ.* | *శ్రీమతి జి.ఝాన్సీ గారు కోరిన ఫీజు రూ.* |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | కొత్త అడ్వకేట్లకు తిరిగి అప్పగించిన కేసులు పరిష్కరించబడిన వాటికి | 3,500 | 3,500 (కేసు అప్పగించినప్పుడు రూ.2,000/-లు + కేసు పరిష్కరించినప్పుడు రూ.1,500/-లు) |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 2 | ఛార్జి తీసుకొనిన తదుపరి దాఖలైన కొత్త కేసులకు,<br>వకాలత్ మరియు కౌంటర్ దాఖలు చేసినప్పుడు,<br>పరిష్కరించబడిన తదుపరి చెల్లించవలసినది. | 5,500<br>3,500<br>2,000 | 5,500<br>3,500<br>2,000 |
| 3 | సివిల్ మేటర్స్‌లలో అప్పీల్ సూట్లు, సెకండ్ అప్పీల్స్ మరియు CMSA's etc., | అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారం (AS, SA, CMSA's) | అప్పీల్ సూట్లు మరియు సెకండ్ అప్పీల్ లకు అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారం CMSA & CRP లకు రూ.5,500/-లు |
| 4 | కంటెంప్ట్ కేసులకు | 10,000 | 10,000 |
| 5 | అడ్మిషన్ స్టేజీలో పరిష్కరించబడిన కేసులకు | -- | 5,000 |
| 6 | కేవియట్ పిటిషన్ దాఖలు చేయుటకు ఖర్చు (ఒక ప్రతివాదికి)<br>ఒక కేవియట్‌లో ఒక ప్రతివాది కంటే ఎక్కువ ప్రతివాదులు ఉన్నప్పుడు వారి సంఖ్యను బట్టి నిర్ణయించుట. | -- | 2,000 |

అందుపై సదరు అడ్వకేట్లతో ఫీజులు తగ్గింపు విషయముపై సంప్రదింపులు జరుపగా వారు ఫీజులు సవరించుచూ ఈ దిగువ పేర్కొనిన ప్రకారం చెల్లించవలసినదిగా కోరియున్నారు.

| వరుస నెం. | వివరము | శ్రీ టి.యస్.వెంకట రమణ గారు సవరించిన ఫీజు రూ. | శ్రీమతి జి.ఝాన్సీ గారు సవరించిన ఫీజు రూ. |
|---|---|---|---|
| 1 | కొత్త అడ్వకేట్లకు తిరిగి అప్పగించిన కేసులు పరిష్కరించబడిన వాటికి | 3,000 | 3,000<br>(కేసు అప్పగించినప్పుడు రూ.2,000/-లు + కేసు పరిష్కరించినప్పుడు రూ.1,000/-లు) |
| 2 | ఛార్జి తీసుకొనిన తదుపరి దాఖలైన కొత్త కేసులకు<br>వకాలత్ మరియు కౌంటర్ దాఖలు చేసినప్పుడు<br>పరిష్కరించబడిన తదుపరి చెల్లించవలసినది | 5,000<br>3,000<br>2,000 | 5,000<br>3,000<br>2,000 |
| 3 | సివిల్ మేటర్స్‌లలో అప్పీల్ సూట్లు, సెకండ్ అప్పీల్స్ మరియు CMSA's etc., | అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారం (AS, SA, CMSA's) | అప్పీల్ సూట్లు మరియు సెకండ్ అప్పీల్ లకు అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారం CMSA & CRP లకు రూ.5,000/-లు |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 4 | కంటెంప్ట్ కేసులకు | 10,000 | 10,000 |
| 5 | అడ్మిషన్ స్టేజీలో పరిష్కరించబడిన కేసులకు | -- | 5,000 |
| 6 | కేవియట్ పిటీషన్ దాఖలు చేయుటకు ఖర్చు (ఒక ప్రతివాదికి)<br>ఒక కేవియట్‌లో ఒక ప్రతివాది కంటే ఎక్కువ ప్రతివాదులు ఉన్నప్పుడు వారి సంఖ్యను బట్టి నిర్ణయించుట. | -- | 2,000 |

పై విషయమును స్థాయీ సంఘం వారి ముందుంచుచూ శ్రీమతి జి.ఝాన్సీ మరియు శ్రీ టి.యస్.వెంకట రమణ, అడ్వకేట్లకు పైన పేర్కొనిన విధముగా ఫీజులు చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచున్న ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.L3-137899/2011)

22/22 - విజయవాడ నగరపాలక సంస్థ యందున్న వివిధ విభాగములలో నలభై మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెండరుదారుడు అయిన M/s.EMCST Service, విజయవాడ వారి ద్వారా పనిచేయుచున్నారు. వారి యొక్క సేవల కాల పరిమితి ది.31-03-2018వ తేదీతో ముగియనున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ యందున్న వివిధ విభాగములలో కంప్యూటర్ల వ్యవస్థ ద్వారా ఇ-ఫైలింగ్, సమాచార నిర్వహణ యితర పనులతోపాటుగా ప్రభుత్వ సంబంధితమగు అనేక విధులను కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా చేయించుట జరుగుచున్నది. కావున, 40 మంది కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించుటకు వీలుగా ది.01-04-2018 నుండి ది.30-09-2018 వరకు అనుమతి కోరటమైనది మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.570, ది.21-02-2017 ప్రకారము ఒక కంప్యూటర్ ఆపరేటర్‌కు నెలకు రూ.15,000/-లు యిచ్చుటకు ఆమోదించినందున EPF మరియు ESI కలుపుకొని ఆరు నెలల కాలమునకు 40 మందికి అగు ఖర్చు రూ.42,52,000/-లుగా అంచనా తయారు చేయటమైనది.

| వరుస సంఖ్య | వివరములు | | రేట్ రూ. | ఒక నెలకు | మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | 40 మంది కంప్యూటర్ ఆపరేటర్లు 4 నెలలు (ది.01-04-2018 నుండి ది.30-09-2018 వరకు) (40 మంది x 6 నెలలు = 240) | 240 | 15000/- | ఒక నెలకు ఒక్కొక్కరికి | 36,00,000 |
| 2 | ESI 13.36% | | | | 4,80,960 |
| 3 | EPF 4.75% | | | | 1,71,000 |
| | | | | | **42,51,960** |
| | **మొత్తము :** | | | | **42,52,000** |

సదరు అంచనా రూ.42,52,000/-లను 2017-18 విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ముందుంచుటమైనది.
(ఆర్.సి.సి6-158690/16)

23/23 - విజయవాడ నగరపాలక సంస్థ నందు గల వివిధ స్కూళ్ళ లోని విద్యార్థినీ విద్యార్థులకు యోగా టీచర్ శిక్షణ ఇచ్చుచున్నారు. యెగా ట్యూటర్ అయిన శ్రీమతి టి.సూర్య చంద్రకుమారి గారికి స్టాండింగ్ కమిటీ వారి తీర్మానము ప్రకారం నెలకు వేతనం రూ.18,000/-లు చెల్లించుచున్నాము. వీరి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2018తో ముగియుచున్నది.

శ్రీమతి టి.సూర్యచంద్రకుమారి, యోగా టీచరు యొక్క సేవలు విజయవాడ నగరపాలక సంస్థ హైస్కూల్స్ నందు గల విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యము మరియు చదువునందు మంచి ఫలితములు సాధించుటకు యోగా ఉపయోగపడుచున్నందున ఈమె యొక్క సేవలు వినియోగించుటకుగాను ఈమె యొక్క కాంట్రాక్టు కాలపరిమితిని మరియొక 12 నెలలపాటు అనగా ది.02-04-2018 నుండి ది.31-03-2019 వరకు మరియు ది.01-04-2018 ఒక రోజు బ్రేక్ ఆఫ్ సర్వీసెస్‌గా పరిగణించుచూ నెలకు వేతనము రూ.18,000/-ల చొప్పున పొడిగించుటకుగాను మరియు ప్రస్తుతము అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం రాజీవ్ సేవా సమైక్య వారితో కాంట్రాక్టు పొడిగించుటకుగాను మరియు ఈమె యొక్క గౌరవ వేతనం జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను స్థాయీ సంఘం వారికి ఆమోదం కొరకు ఉంచడమైనది.

(Rc.C6-160738/2010)

24/24 - విజయవాడ నగరపాలక సంస్థచే నూతనముగా జక్కంపూడి ఏరియాలో 16 షాపులు, 6 ప్లాట్ ఫారములతో నిర్మించబడిన జక్కంపూడి చేపల మార్కెట్‌లో షాపులకు, ప్లాట్ ఫారములకు మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.21 MA&UD (J2) Dept., dt.18-01-2013 ప్రకారం గుడ్‌విల్, నెలసరి అద్దె నిర్ణయించి గుడ్‌విల్ ఆక్షన్ పై టెండర్లను ఆహ్వానించుటకు టెండరు నోటీసును ది.05-08-2017న మరియు ది.26-09-2017న దినపత్రికల సిటీ ఎడిషన్ల నందు రెండు పర్యాయములు ప్రచురించినప్పటికీ ఎవ్వరునూ టెండరు దాఖలు చేసి యుండలేదు.

ఇందుపై, విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక అంశములను దృష్టిలో వుంచుకొని గత సంవత్సర కాలముగా ఖాళీగా వున్న జక్కంపూడి చేపల మార్కెట్‌లోని షాపులకు, ప్లాట్ ఫారములకు గుడ్‌విల్ మొత్తమును తగ్గించి టెండర్లను ఆహ్వానించి టెండరు-కమ్-బహిరంగ వేలము ద్వారా మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు సవరణ వివరములను ఈ క్రింది విధముగా తెలియజేయటమైనది.

**జక్కంపూడి చేపల మార్కెట్:**

| లీజు వివరములు | విస్తీర్ణము చ.అ.లలో | గతములో నిర్ణయించబడిన గుడ్‌విల్ అప్‌సెట్ వాల్యూ రూ. | ప్రస్తుతము సవరించిన గుడ్‌విల్ అప్‌సెట్ వాల్యూ రూ. | నెలసరి అద్దె రూ. | లీజు కాలము | దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| జనరల్ కేటగిరి షాపులు - 1 to 5 7 to 11 13, 14, 16 | 78 చ.అడుగులు | 2,62,977 | 1,00,000 | 500 | 3 సం.లు | 2000 |
| జనరల్ కేటగిరి ప్లాట్ ఫారములు-6 | 54 చ.అడుగులు | 1,82,061 | 50,000 | 200 | 3 సం.లు | 2000 |
| షెడ్యూలు కులముల వారికి కేటాయించబడిన షాపు నెంబర్లు - 6, 12 | 78 చ.అడుగులు | 2,62,977 | 1,00,000 | 195 | 3 సం.లు | 2000 |
| షెడ్యూల్ తెగలకు వారికి కేటాయించబడిన షాపు నెంబరు - 15 | 78 చ.అడుగులు | 2,62,977 | 1,00,000 | 195 | 3 సం.లు | 2000 |

పై పట్టిక Column No.4లో చూపబడిన గుడ్‌విల్ అప్‌సెట్ వాల్యూ తగ్గించిన ప్రకారం టెండర్లను ఆహ్వానించి టెండరు-కమ్-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా మూడు సంవత్సరముల కాలమును లీజుకు కేటాయించు విషయములో ప్రభుత్వం వారి Ratification ఉత్తర్వులకు లోబడి, అమలులో వున్న లీజు నిబంధనలతో సెక్యూరిటీ డిపాజిట్, GST వసూలు చేయు పద్ధతిలో టెండరు నోటీసు జారీ చేయుటకు నిర్ణయము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N1-148527/2017)

25/25 - విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన రహదారులైన మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను (24x7) 56 కిలోమీటర్ల యందు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్ క్రింద చెత్త రహితముగా ఉంచుటకు కౌన్సిల్ వారి C.R.No.194, dt.15-09-2017న అనుమతి ఇచ్చినారు. ఆ టెండరు కాల పరిమితి ది.15-03-2018న పూర్తి అగును. అందువలన CMOH గారు, సదరు పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు అవసరమగు 150 మంది వర్కర్లను 2 నెలల 12 రోజులపాటు టెండర్లు

ఆహ్వానించవలసినదిగా కోరియున్నారు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1x150x2.4 Months (2 నెలల 12 రోజులు) 360 man Months | 360 | Man Months | 11000.00 | Month | 39,60,000-00 |
| Sub Total Amount Rs. | | | | | 39,60,000-00 |
| Add: ESI Employer Share @ 4.75% | | | | | 1,88,100-00 |
| Add: EPF Employer Share @ 13.36% | | | | | 5,29,056-00 |
| Provision for Contract Commission @ 5% | | | | | 1,98,000-00 |
| TOTAL | | | | | 48,75,156-00 |
| Or Say | | | | | 48,76,000-00 |

కావున, సదరు పని నిమిత్తము అంచనా తయారు చేయగా రూ.48,76,000/-లు (అక్షరాలా నలభై ఎనిమిది లక్షల డెబ్బై ఆరు వేలు మాత్రమే) అవసరమగుచున్నవి. కావున, సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V1-116715/2017)

26/26 - శ్రీ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంటు వారు వారి అర్జీ నందు తనకు "D.C.L.D" నిమిత్తము కామినేని హాస్పటల్స్, విజయవాడ నందు ది.03-05-2017 నుండి ది.08-07-2017 వరకు వైద్యము చేయించుకున్నందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.13,806/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ నెం.Rc.1729/MR/A8/17, dt.29-12-2017 నందు శ్రీ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంటు వైద్య ఖర్చుల క్రింద రూ.12,500/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.12,500/-లను (పన్నెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C4-141395/2017)

27/27 - శ్రీ కె.సీతారామశర్మ, రిటైర్డు వర్క్ ఇన్స్పెక్టరు (PPO No.1945) వారు, తన అర్జీ నందు, తాను ది.15-12-2017న "Left Eye Cataract Surgery" నిమిత్తము ఇన్‌పేషంటుగా చేరి, శంకర ఐ హాస్పటల్, పెద్దకాకాని, గుంటూరు నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.19,135/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.41/MR/A8/17, తేది. -02-2018 నందు శ్రీ కె.సీతారామశర్మ, రిటైర్డు వర్క్ ఇన్‌స్పెక్టరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించదగు మొత్తము రూ.10,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ కె.సీతారామశర్మ, రిటైర్డు వర్క్ ఇన్‌స్పెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-148786/2017) ; (E.No.313771/2017)

28/28 - శ్రీ యం.నాగేశ్వరరావు, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు (PPO No.2301) వారు, తన అర్జీ నందు, తాను ది.13-11-2017న "K/C/O CAD-? AP Class II TMT (-ve), Fair LV function" నిమిత్తము ఇన్‌పేషంటుగా కిమ్సు హాస్పటల్, రాజమహేంద్రవరం నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యం నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.15,273/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.13/MR/A8/18, తేది. -02-2018 నందు శ్రీ యం.నాగేశ్వరరావు, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించదగు మొత్తము రూ.8,733/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-03-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.8,733/-లను (ఎనిమిది వేల ఏడు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ యం.నాగేశ్వరరావు, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-147671/2017) ; (E.No.308554/2017)

29/29 - శ్రీమతి యం.విజయలక్ష్మి, మునిసిపల్ మెటర్నిటీ హోమ్, విజయవాడ నందు ఆయాగా పనిచేయుచున్నారు. ఆమె శ్రీ స్వరూప సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నందు ఎడమ కాలు ఆపరేషన్ చేయించుకొనియున్నారు. ఆమె ది.06-05-2017 నుండి ది.08-05-2017 వరకు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.3,49,999/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్య సేవ ట్రస్ట్, గుంటూరు వారు వారి యొక్క స్క్రూటినీ సర్టిఫికేట్ లేఖ నెం.APMR 15456 / Dr.NTRVST / MR / 2018, dt.20-02-2018 నందు

శ్రీమతి యం.విజయలక్ష్మి, ఆయా వారికి వైద్య ఖర్చుల క్రింద రూ.1,40,400/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్య సేవ ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,40,400/-లను (ఒక లక్ష నలుబది వేల నాలుగు వందల రూపాయలు) మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఖర్చు క్రింద శ్రీమతి యం. విజయలక్ష్మి, ఆయా వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.F1-136245/2017)

30/30 - శ్రీ ఏ.వెంకటేశ్వర్లు, రిటైర్డు మెడికల్ ఆఫీసరు, PPO No.2631 వారు ది.17-04-17 గల అర్జీ నందు తనకు "CVA LEFT IC BLEED" నిమిత్తం ఆంధ్రా హాస్పటల్స్ నందు ది.24-12-2016 నుండి ది.08-01-2017 వరకు వైద్యం చేయించుకున్నందున వైద్యం నిమిత్తం ఖర్చు చేసిన మొత్తము రూ.99,597/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం పంపగా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, Dr.NTR వైద్య సేవా ట్రస్ట్, గుంటూరు వారు వారి యొక్క స్క్రూటినీ సర్టిఫికేట్ లేఖ నెం.APMR15299/Dr.NTRVST/MR/2018, తేది.09-02-2018 నందు శ్రీ ఏ.వెంకటేశ్వర్లు, రిటైర్డు మెడికల్ ఆఫీసరు, PPO No.2631 వారికి వైద్య ఖర్చుల క్రింద రూ.75,377/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, Dr.NTR వైద్య సేవా ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.75,377/-లను (డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ ఏ.వెంకటేశ్వర్లు, రిటైర్డు మెడికల్ ఆఫీసరు, PPO No.2631కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F3-115066/17)

31/31 - శ్రీమతి ఉప్పాడ సత్యవతి, ఫ్యామిలీ పెన్షనర్, భర్త: లేటు U.హనుమంతరావు, రిటైర్డు శానిటరీ ఇన్‌స్పెక్టరు, PPO No.885 వారు ది.28-11-17న గల అర్జీ నందు తనకు "CA SIGMOID COLON" నిమిత్తము కాంటినెంటల్ హాస్పటల్స్ నందు ది.31-05-2017 నుండి ది.13-06-2017 వరకు వైద్యము చేయించుకున్నందున వైద్యం నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.2,16,424/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ NTR వైద్య సేవా ట్రస్ట్, గుంటూరు వారు వారి యొక్క స్క్రూటినీ సర్టిఫికేట్ లేఖ నెం.APMR-15935/Dr.NTRVST/MR/2018, తేది.03-03-2018 నందు శ్రీమతి ఉప్పాడ సత్యవతి, ఫ్యామిలీ పెన్షనర్, భర్త: లేటు U.హనుమంతరావు, రిటైర్డు శానిటరీ ఇన్‌స్పెక్టరు వైద్య ఖర్చుల క్రింద రూ.1,93,974/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్య సేవా ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,93,974/-లను (ఒక లక్షా తొంభై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి ఉప్పాడ సత్యవతి, ఫ్యామిలీ పెన్షనర్, భర్త: లేటు U.హనుమంతరావు,

రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టర్, PPO No.885 గారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F3-145191/2017)

32/32 - ది.30-06-2014న, వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసిన శ్రీ కోల కనకారావు, డ్రైవరు, PPO No.3160 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004450/26/P-2/17-18, తేది.28-02-2018 నందు, ఈ క్రింద తెలిపిన విధముగా, 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు నిర్ణయించి, సిఫార్సు చేసినారు.

1) 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.26,295/-లు చొప్పున పింఛనుదారుకు 2015 PRC నిబంధనల మేరకు, ది.01-07-2014 నుండి ('3' లో తెలిపిన విధముగా) మరియు సవరించిన పదవీ విరమణ పారితోషికమును రూ.92,315/-లు ఒకే మొత్తముగా చెల్లించబడును. ('4'లో తెలిపిన విధముగా)
2) గతంలో, 2010 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004450/SP/P-2/2014-15, తేది.09-01-2015 మరియు స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.275, తేది.06-02-2015 ప్రకారం పదవీ విరమణ పింఛను నెలకు రూ.12,475/-లు చొప్పున పింఛనుదారుకు ది.01-07-2014 నుండి మంజూరు చేయబడినది మరియు పదవీ విరమణ పారితోషికము రూ.92,315/-లు మంజూరు చేయబడినది.
3) 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను రూ.26,295/-లు
   2010 PRC ప్రకారం మంజూరు చేయబడిన పదవీ విరమణ పింఛను రూ.12,475/-లు
   ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము = **రూ.13,820/-లు**
4) 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు
   2010 PRC ప్రకారం మంజూరు చేయబడిన పదవీ విరమణ పారితోషికము రూ.7,07,685/-లు
   ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము = రూ. 92,315/-లు
5) 2015 PRC ప్రకారం, సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.26,295/-లు చొప్పున, పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత, లేదా ది.30-06-2019 వరకు, ఇందు ఏది ముందైతే అప్పటివరకు, ఆ తదుపరి ది.01-07-2019 నుండి నెలకు రూ.15,777/-లు చొప్పున చెల్లించబడును.

కావున, సదరు 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ కోల కనకారావు, రిటైర్డు డ్రైవరు గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-123939/2017) ; (E.No.337461/2018) (-1-)

33/33 - ది.30-06-2014న, వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసిన శ్రీ కోల కనకారావు, డ్రైవరు, PPO No.3160 గారికి, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004450/26/P-2/2017-18, తేది.28-02-2018 నందు ఈ క్రింద తెలిపిన విధముగా, 2015 PRC ప్రకారం సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు నిర్ణయించి సిఫార్సు

చేసినారు.

1) 2015 PRC ప్రకారం సవరించిన కమ్యూటేషన్ వాల్యూ రూ.10,56,555/-లు ఒకే మొత్తముగాను ("3" లో తెలిపిన విధముగా)
2) గతంలో, 2010 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.1716/P-2/2015-16, dt.05-10-2015 ప్రకారం మరియు స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.33/322, తేది.28-12-2015 ప్రకారం కమ్యూటేషన్ వాల్యూ రూ.5,01,255/-లు మంజూరు చేయబడినది.
3) 2015 PRC ప్రకారం సవరించిన కమ్యూటేషన్ వాల్యూ రూ. 10,56,555/-లు
గతంలో, 2010 PRC ప్రకారం ఆథరైజ్ చేయబడిన
కమ్యూటేషన్ వాల్యూ రూ. 5,01,255/-లు
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము = **రూ. 5,55,300/-లు**
4) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేది నుండి గానీ లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేది నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.26,295/-ల నుండి రూ.10,518/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.15,777/-లు చెల్లించబడును.

కావున, సదరు 2015 PRC ప్రకారం సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ కోల కనకారావు, రిటైర్డు డ్రైవరు గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-123939/2017) ; (E.No.337461/2018) (-2-)

34/34 - ది.09-06-2017న చనిపోయిన శ్రీ కె.లక్ష్మణరావు, కోడ్ నెం.3206, పి.హెచ్.వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004808/FP/P-2/2017-18, dt.28-02-2018 ప్రకారం ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు వర్కరు గారి భార్య శ్రీమతి కె.నోములమ్మ, కుమార్తె కుమారి కె.సీత మరియు కుమారులు శ్రీ కె.వీరబాబు & శ్రీ కె.సంజీవ్ వారికి నిర్ణయించి పంపినారు.

1) పదవీ మరణ పారితోషికము రూ.7,26,132/-లు నాలుగు సమాన భాగములుగా, (భార్య శ్రీమతి కె.నోములమ్మ, కుమార్తె కుమారి కె.సీత మరియు కుమారులు శ్రీ కె.వీరబాబు మరియు శ్రీ కె.సంజీవ్ గార్లకు)
2) కుటుంబ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.09-06-2024 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.10-06-2024 నుండి నెలకు రూ.10,821/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాలా పది వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) భార్య కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు, కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంతవరకు పింఛను సదుపాయములు 50/5/7/8/9 ప్రకారం చెల్లించుట.

కావున, సదరు మరణించిన పారితోషికములను చనిపోయిన శ్రీ కె.లక్ష్మణరావు, కోడ్ నెం.3206, పి.హెచ్.వర్కరు గారి భార్య శ్రీమతి కె.నోములమ్మ, కుమార్తె కుమారి కె.సీత మరియు కుమారులు శ్రీ కె.వీరబాబు మరియు శ్రీ కె.సంజీవ్ వారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.F3-140517/2017)

35/35 - ది.30-06-2014న రిటైరు అయిన శ్రీమతి ధనాల అప్పల నరసమ్మ, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.2877, PPO No.2947 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC / 004422 / SP / 2017-18, dt.28-02-2018 నందు ఈ దిగువన తెలిపిన కమ్యుటేషన్ లాభములను నిర్ణయించి పంపినారు.

1) కమ్యుటేషన్ వాల్యూ రూ.3,44,935/-లు
2) మొత్తము నెలవారీ పెన్షన్ రూ.8,770/-లకు గాను కమ్యుటేషన్ రికవరీ రూ.3,508/-లుగా మరియు నికర నెలవారీ పెన్షన్ రూ.5,262/-లుగా నిర్ణయించినారు.

కావున, సదరు కమ్యుటేషన్ లాభములు శ్రీమతి ధనాల అప్పల నరసమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.2877, PPO No.2947 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-134566/2015)

36/36 - ది.30-06-2016న రిటైరు అయిన శ్రీ ముత్యాల అప్పారావు, రిటైర్డు పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.2381, PPO No.4076 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC / 004654 / SP / 2017-18, dt.28-02-2018 నందు ఈ దిగువ తెలిపిన కమ్యుటేషన్ లాభములను నిర్ణయించి పంపినారు.

1) కమ్యుటేషన్ వాల్యూ రూ.7,70,105/-లు
2) మొత్తము నెలవారీ పెన్షన్ రూ.19,580/-లకుగాను, కమ్యుటేషన్ రికవరీ రూ.7,832/-లుగా మరియు నికర నెలవారీ పెన్షన్ రూ.11,748/-లుగా నిర్ణయించినారు.

కావున, సదరు కమ్యుటేషన్ లాభములు శ్రీ ముత్యాల అప్పారావు, రిటైర్డు పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.2381, PPO No.4076 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-120689/2017)

37/37- విజయవాడ నగరపాలక సంస్థ, 43వ డివిజన్ **దుర్గాపురంలోని కర్మల భవనము**నకు ఒక సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించుట కొరకు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా శ్రీ కె.పాండురంగారావు గారు బహిరంగ వేలములో హెచ్చు మొత్తము అద్దెను రూ.3,57,000/-లు ఆఫర్ చేసియున్నందున వారికి స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1688, ది.28-02-2014ను అనుసరించి మొదటిసారిగా ది.01-03-2014 నుండి ది.28-02-2015 వరకు ఒక సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించటమైనది.

లీజు కాలము ది.28-02-2015వ తేది నాటికి పూర్తి అయిన తదుపరి మరియొక 3 సంవత్సరముల కాలమునకు లీజు కాలమును పొడిగించవలసినదిగా కోరుచూ గౌరవ హైకోర్టు నందు W.P. No.5340/2015 దాఖలు చేయగా, గౌరవ హై కోర్టు వారు నగరపాలక సంస్థ పరిధిలోని కళ్యాణ మండపములపై లీజు పొడిగింపు విషయములో గతములో జారీ చేయబడిన W.P.No.212/2015, ది.13-01-2015న గల మధ్యంతర ఉత్తర్వులను ఉదహరించుచూ అదే ఉత్తర్వులు దుర్గాపురం కర్మల భవనము లీజునకు కూడా వర్తించునని W.P.M.P. No.7116/2015 in W.P. No.5340/2015 (Annexure-I) ద్వారా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు గౌరవ హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వుల ప్రకారము ది.01-03-2015 నుండి ది.28-02-2018 వరకు లీజు పొడిగించటమైనది. సదరు W.P. యింకనూ కోర్టులో పెండింగ్‌లో వున్నది.

లీజుదారుడు శ్రీ కె.పాండురంగారావు గారు ది.27-12-2017 నాటి లేఖలో సదరు కర్మల భవనము యొక్క లీజును మరియొక మూడు సంవత్సరములు పొడిగించవలసినదిగా కోరినారు. 43వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి కొండపల్లి అనసూయ గారు దుర్గాపురం కర్మల భవనము లీజుదారుడు ఇష్టానుసారముగా వ్యవహరిస్తూ పేదలకు అందుబాటులోలేని విధముగా డబ్బులు వసూలు చేయుచున్నట్లు ఫిర్యాదు దాఖలు చేసిన మీదట ఆఫీసు వారు విచారణ చేపట్టటమైనది. సదరు విచారణలో లీజుదారుడు కర్మల భవనమునకు ఒక రోజుకు అద్దె నిమిత్తము రూ.2,500/-లు మరియు కర్మ కాండలు చేయువారు అవసరమై తీసుకొనిన కుర్చీలు, షామియానాలు, యితర సామానులకు వాటి యొక్క అద్దె ప్రకారము రూ.8,000/-ల నుండి రూ.10,000/-ల వరకు వాటి బిల్లుల ప్రకారం లీజుదారుడు వసూలు చేయుచున్నట్లు తెలిసినది.

తదుపరి సదరు లీజుదారుడు గౌరవ హైకోర్టును ఆశ్రయించి సదరు కర్మల భవనమును మరియొక మూడు సంవత్సరములు పొడిగించవలసినదిగా Writ Petition No.6825/2018 దాఖలు చేసిన మీదట గౌరవ హైకోర్టు వారు సదరు కర్మల భవనము లీజు తుది తీర్పు వచ్చు వరకు లీజుదారుని పేరున లీజు కొనసాగించవలసినదిగా ది.05-03-2018న I.A. No.1/2018 in W.P. No.6825/2018లో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినారు (Annexure-II). సదరు ఉత్తర్వుల ననుసరించి లెక్కించగా హెచ్చుగా వచ్చిన అద్దెను లీజుపై వార్షిక అద్దె రూ.6,72,390/-లు మరియు GST 18% రూ.1,21,030/-లు కలిపి రూ.7,93,420/-లు అద్దె నిర్ణయించుటకు, సదరు కర్మల భవనమును ఒక నెలకు సుమారు 10 లేక 12 కార్యక్రమములు జరుగుచున్నందున, ఒక సంవత్సరమునకు 120 కార్యక్రమములు దృష్టిలో పెట్టుకొని లీజుదారుడికి ఒక్క రోజు అద్దె రూ.5,600/-లు (రూ.6,72,390 / 120) మరియు GST @ 18% కలుపుకొని లీజుదారుడు సదరు కర్మల భవనము ఒక్క రోజు అద్దె వసూలు చేసుకునే విధముగా, మరియు యితర వస్తువులు అనగా కుర్చీలు, షామియానాలను కర్మల భవన వినియోగదారులు తీసుకొను విషయములో ఎటువంటి నిర్బంధము చేయరాదు అను నిబంధనతో, గౌరవ హైకోర్టు Writ Petiitions లో తుది ఉత్తర్వులకు లోబడి, అమలులో వున్న లీజు నిబంధనలతో దుర్గాపురం కర్మల భవనము లీజును మరియొక మూడు సంవత్సరములు అనగా ది.01-03-2018 నుండి ది.28-02-2021 వరకు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్‌సి.యన్.4-108592/2014)

38/38 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రిపీటర్ స్టేషన్ నందు వైర్‌లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్ నిర్వహణ, తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు సౌండ్ సిస్టమ్ మరియు మెయిన్ ఆఫీసు జనరేటర్ రూమ్ నిర్వహణ నిమిత్తము 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్‌ను అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండరు కాలపరిమితి ది.31-03-2018తో ముగియుచున్నది. వీరిని కొనసాగించుటకు ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు అనగా ఒక సంవత్సరం కాలమునకు వేతనము ఈ క్రింది విధముగా చెల్లించుటకు అంచనాలు

రూపొందించడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పీరియడ్ మరియు రోజులు | దినమునకు నిర్ణయించబడిన వేతనం | మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు 3285 రోజులు (9x365 = 3285) | 545 (3285 x 545)<br>EPF Share - 13.36%<br>ESI Share - 4.75%<br>ప్రొవిజన్<br>**మొత్తం :** | 1790325-00<br>239187-00<br>85040-00<br>448-00<br>**రూ.21,15,000-00** |
| (అక్షరాల ఇరవై ఒక్క లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే) | | | | |

కావున, పైన పేర్కొనబడిన విధంగా ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్లకు వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.21,15,000.00 లు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నుండి పొందుటకు అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుటకు, టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.E3-108046/2018)

39/39 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్కూల్స్, పార్కులు, మునిసిపల్ కాంప్లెక్సులు, మునిసిపల్ ఆఫీసు బిల్డింగ్స్, హెల్త్ సెంటర్స్, స్టేడియమ్‌లు, జక్కంపూడి హౌసింగ్ కాలనీ మొదలగు వాటి యందు ఎలక్ట్రికల్ నిర్వహణ కొరకు మరియు వీధి దీపముల నిర్వహణ పనితీరును పరిశీలించుటకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్‌ను అవుట్ సోర్సింగ్ విధానములో టెండర్లు పిలిచి వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాలపరిమితి ది.31-03-2018తో ముగియుచున్నది. వీరిని కొనసాగించుటకు ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు అనగా ఒక సంవత్సరం కాలమునకు వేతనము ఈ క్రింది విధముగా చెల్లించుటకు అంచనాలు రూపొందించడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పీరియడ్ మరియు రోజులు | దినమునకు నిర్ణయించబడిన వేతనం | మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు 5840 రోజులు (16x365 = 5840) | 515 (5840 x 515)<br>EPF Share - 13.36%<br>ESI Share - 4.75%<br>ప్రొవిజన్<br>**మొత్తం :** | 3182800-00<br>425222-00<br>151183-00<br>795-00<br>**రూ.37,60,000-00** |
| (అక్షరాల ముప్పై ఏడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) | | | | |

కావున, పైన పేర్కొనబడిన విధంగా ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్లకు వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.37,60,000.00 లు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నుండి పొందుటకు అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుటకు, టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E3-108047/2018)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 02-04-2018

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

***

ది.02-04-2018 సోమవారం సాయంత్రం గం.04-00 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు : డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.02-04-2018 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/1 | ధృవీకరించడమైనది. |
| 2/2 | ఆమోదించడమైనది. |
| 3/3 | ఆమోదించడమైనది. |
| 4/4 | ఆమోదించుచూ, ఇక నుండి వీరికి అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వము వారు మెప్మా నిధుల నుండి విడుదల చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 5/5 | ఆమోదించడమైనది. |
| 6/6 | ఆమోదించడమైనది. |
| 7/7 | ఆమోదించుచూ, నగరములో ఎక్కడైనా ప్రైవేట్ బేనర్లు కట్టినప్పుడు రూల్స్ ప్రకారము పెనాల్టీ వసూలు చేయవలసినదిగాను అలాగే ఎక్కడైనా అనాథరైజ్డ్ బిల్డింగ్స్‌ను పగులగొట్టినప్పుడు అందుకు అగు ఖర్చులు బిల్డింగ్ యజమాని నుండి వసూలు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 8/8 నుండి 19/19 వరకు | ఆమోదించడమైనది. |

| అదనపు అంశములు | |
|---|---|
| 20/20 | ఆమోదించడమైనది. |
| 21/21 | ఆమోదించుచూ, కేసులకు సంబంధించిన పేరా-వైజ్ రిమార్కులు, మరియు సదరు కేసులకు సంబంధించిన సమాచారము సకాలములో ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించటమైనది. |
| 22/22 | ఆమోదించుచూ, టెండర్ ప్రక్రియ ద్వారా తీసుకొనుటకు తీర్మానించటమైనది. |
| 23/23 | ఆమోదించడమైనది. |
| 24/24 | ఆమోదించడమైనది. |
| 25/25 | ఆమోదించడమైనది. |
| 26/26 నుండి 36/36 వరకు | ఆమోదించడమైనది. |
| 37/37 | ఆమోదించుచూ, సదరు కర్మల భవనమునకు ఒక రోజు అద్దె రూ.5,600/-లు మరియు GST @ 18% కలుపుకొని వసూలు చేయుటకున్నూ, మరియు వినియోగదారులు ఇతర వస్తువులైన కుర్చీలు, షామియానాలు లీజుదారుల నుండి తీసుకొనవలననే నిర్బంధము చేయకూడదనే నిబంధనలతో నోటీసు బోర్డు పెట్టవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 38/38 | ఆమోదించడమైనది. |
| 39/39 | ఆమోదించడమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.